# నిప్పులేని పొగ

★

రచన :
శ్రీ రేగులపాటి విజయలక్ష్మి

అది సంధ్యా సమయము ఆకాశములో నీలి మేఘాలు ఆవరించి ఉన్నాయి. పక్షులు కుక్షి నింపుకుని కిలకిలా రావములతో తమ గూళ్ళను చేరుకుంటున్నాయి.

పనులన్నీ అయిపోయాక స్నానము చేసి నీటుగా ముస్తాబై తీరుబడిగా పత్రిక తిరగ వేస్తూ కూర్చున్నాను. బయట నుండి 'పోస్టు' అన్న కేక విన్పించినది. నాన్న దగ్గరినుండి ఉత్తరము వచ్చియుండవచ్చు నన్న సంతోషముతో గబ గబా వెళ్ళి తలుపు తీశాను. పోస్టుమ్యాన్ ఒక ఉత్తరము చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు. కవరు మీదున్న ఫ్రమ్ అడ్రెస్ చూచాను. ''రజియా అని వ్రాసి వుంది. దాని పేరు తలచుకుంటే అసహ్యము వేసింది. ఆ వుత్తరము చింపివేయాలనుకున్నాను. నా చేతి వ్రేళ్ళు ఆపని చేయక ముందే నా మనస్సు గతములోకి మళ్ళింది.

♦ ♦ ♦

రజియా నేను ఒకే గ్రామస్థులము. ఇద్దరము ఒకే వయస్సు వాళ్ళము మేము ఆప్త మిత్రులము. ఎస్.ఎస్.సి. వరకు కలసి చదువుకున్నాము. తరువాత నాకు పెళ్ళైంది. అంతటితో నా చదువు ఆగిపోయింది. అత్త వారింటికి వచ్చాను. అప్పుడప్పుడు వుత్తరాలు వ్రాస్తూ ఉండేది రజియా. తన మనస్సు చికాకుగా ఉన్నప్పుడు ఏమైనా సలహాలు కావలసి వచ్చినప్పుడు దీర్ఘంగా వుత్తరాలు వ్రాస్తూ ఉండేది.

రజియా తండ్రి మహబూబ్ ఆలీ, తల్లి వజీరా బేగము. అతడు ఆర్.ఎమ్.పి. డాక్టర్‌గా పని చేసేవాడు. అతనికి ఎనమండుగురు సంతానము. ముగ్గురు ఆడపిల్లలు, ఐదుగురు మగపిల్లలు అతని సంపాదనతో కుటుంబము గడవడము చాలకష్టముగా వుండేది పెద్దకూతురు ఉల్ఫదునిస్సాను నలుబది ఏళ్ళ వయస్సు గల రెండవ పెళ్ళి ఆయనకు ఇచ్చి పెళ్ళి చేసినానని అనిపించుకున్నాడు. రెండవ కూతురు ఇత్తాభీకి పెళ్ళి కొడుకే దొరకలేదు. కట్నము పోసి పెళ్ళిళ్ళు చేయలేక ఆ ప్రయత్నమే మానుకున్నాడు. ఇత్తాభీ తల్లికి వంటపనిలో సహాయము చేస్తూ కాలక్షేపము చేస్తూండేది. కాని రజియావి అధునాతన భావాలు, పై చదువులు చదువాలని ఉద్యోగస్థురాలు కావాలని ఆమె అభిలాష. ఆ మధ్య మహబూబ్ ఆలీకి క్షయ వ్యాధి మొదలైనది. ఇట్లు అతని మందులకు అటు కుటుంబము గడవడానికి కష్టమైనది. అతడు రజియాను పై చదువులు చదివించలేనని తన అశక్తతను తెలిపినాడు.

రజియాకు సహజముగా తిరగడమంటే మహా సరదా. ఆడవారితో, మొగవారితో తేడా లేకుండా గడగడా మాట్లాడేస్తుంది. దాపరికము అనేది ఆమె మనస్సులో అసలే వుండదు. వజీరాభేగము కూడా అలా తిరుగ కూడదని ఎన్నడూ మందలించలేదు.

రజియా తన చదువు కొరకు ఆర్థిక సహాయము చేయవలసిందని ఆమె చిన్నాన్నకు వుత్తరము వ్రాసింది, అతడు ఆదిలాబాదు జిల్లాలోని ఓ పల్లెటూరిలో వుద్యోగము చేస్తున్నాడు. అతడు సమాధానముగా తను డబ్బు పంపగలనని రజియాను చదివించవలసిందని మహబూబ్

అలీకి వుత్తరము వ్రాశాడు.

తమ్ముని మాట ప్రకారము మహబూబ్ అలీ రజియాను చదివించడానికి ఒప్పుకున్నాడు కరీమ్‌నగర్‌లో పరిచయస్థుని ఇంటిలో రజియా నుంచాడు. బిడ్డ యోగక్షేమాలు తెలుసుకో వలసిందిగా ఇంటివారికి చెప్పి ఆమెను ఇంటర్ మీడియట్‌లో జైన్ చేసి వచ్చినాడు. తరువాత అతనకి క్షయవ్యాధి అధికమైనది ఇంటి నుండి బయటకు అడుగు వేయలేకుండా అయినాడు.

* * *

నేను పండగకు ఇంటికి వెళ్ళాను.

మా ప్రక్కింటి అమ్మాయి నన్ను అడిగింది. 'మీ రజియా సంగతి నీకు తెలుసునా' అని.


'ఏమిటీ?' అని కుతూహలముగా అడిగినాడు.

'ఏముందీ! తండ్రిరోగముతో మంచమెక్కినాడు. బిడ్డ పరాయి మగవాళ్ళతో సరసాలాడుతున్నది అని ఊళ్ళో వాళ్ళు ముచ్చట్లాడుచున్నారు.

ఆమె చేతులూ కనుగ్రుడ్లు త్రిప్పుతూ ఆ మోహన్ రావుకు ఆమెకు సంబంధమట...అని ఇంకేమో చెప్పబోయింది.

చాలు ఇక చెప్పకు. అని ఇక వినలేనట్లు చెవులు మూసుకున్నాను. ఆమె ముందు నిలబడాలంటేనే సిగ్గువేసింది. ప్రాణానికి ప్రాణంలా చూచుకొంటున్న స్నేహితురాలు చెడిపోయిందంటే ఎవరికి మాత్రము సిగ్గనిపించదు గిరుక్కున వెనక్కు తిరిగి పరుగులాటి నడకతో ఇంట్లోకిపోయి మంచముపై మేను వాల్చాను.

'నిప్పు లేనిది పొగ ఎలాపుడుతుంది, నిజము లేనిది వలుగురెలా చెప్పుకొంటారు' అనుకున్నాను. అప్పుడే నాకు రజియా అంటే అసహ్యము వేసింది. అది నా స్నేహితురాలని చెప్పుకోవడానికే సిగ్గువేసింది అప్పటినుండి నేను వారింటికి వెళ్ళలేదు కనీసము నేను వచ్చినట్లు కబురైనా చేయలేదు.




ఎల్లప్పుడూ...

* నోబల్, * రాము, * ఫోనిక్స్,
* కూల్ టెక్స్, * లిమ్కా, * గ్రేస్,
* లవ్ ఇన్ టోకియో, * హాంగ్ కాంగ్, * సఫైర్,

ఫైన్ బనియన్స్ మరియు కలర్ బనియన్లు వీటినే వాడండి,
ఆంధ్రప్రదేశంలోని అన్ని ప్రముఖ దుకాణాల్లోనూ దొరుకును.

——: తయారించువారు :——

Phone: 22012

**Ramu Hosieries (Regd.)**

**Lakshminagar Main Road,**

**TIRUPUR - 638 602.**

ఎప్పటి మాదిరిగా ఆమె దగ్గరనుండి వుత్తరాలు వస్తూవుండేవి. అవి చదవకుండానే చింపి వేసే దానిని.

* * *

వర్ మీదున్న అక్షర సముదాయము చూచి నాను 'ఈ వుత్తరము తప్పకుండా చదువు' అని వ్రాసి వుంది.

అప్రయత్నముగానే దానిని చింపి చూచినాను.

ప్రియమైన శారదకు-

నీ రజియా నమస్కరించి వ్రాయునది. నీవు వ్రాసిన చివరి ఉత్తరము అందినది నీవు కూడా మన ఊరివారు అనుకునే అపోహను నమ్ముచున్నావని నీ వుత్తరము ద్వారా తెలిసినది. నా వుత్తరాలు చదవక చింపివేసినానన్నావు కాని అవి చదివి వన్లైతే నీవు అలా అనుకొనేది వానవు కాదేమో కనీసము ఇదైనా చివరిదాకా చదువు.

శారదా! నీకు మాకుటుంబ పరిస్థితి తెలిసిన విషయమే కదా! మా చిన్నాన్న డబ్బు పంపుతానని అనడము వలన నన్ను కాలేజీలో చేర్చినాడు. కాలేజీలో చేరిన తర్వాత రెండునెలలు డబ్బు పంపినాడు తరువాత 'ప్రస్తుతము ఆర్థికముగా చాలా ఇబ్బందుల్లో వున్నాను కావున సహాయము చేయలేక పోతున్నందుకు చింతిస్తున్నాను అన్యథా భావించవద్దు, ఆర్థిక పరిస్థితులు కుదుకు పడిన తరువాత డబ్బు పంపిస్తాను అంత వరకు ఏ విధముగానైనా సర్దుకో' అని వ్రాసినాడు చిన్నాన్న. అన్ని పుస్తకాలు నేను కొనుక్కోలేక పోయాను. ఈ పరిస్థితులన్ని నాన్నగారికి వివరిస్తే 'చదువు మానుకుని ఇంటికి వచ్చేయి' అంటాడని నాకు తెలుసు. అందుకే అతనికి వుత్తరము వ్రాయలేదు. మన ఊరి మోహన్ రావు చాలా మంచివాడు. అప్పుడప్పుడు అతని రూముకు వెళ్ళి అతని దగ్గరున్న పుస్తకాలు అడుక్కొని చదువుకునే దానిని మాటల సందర్భములో మా కుటుంబ విషయాలు కూడా దొర్లేవి.

ఒకనాడు నేను కాలేజీకి పోతుండగా అతను నా దగ్గరకువచ్చి 'ఈ రోజు నీవు నాకో చిన్న సహాయము చెయ్యాలి' అన్నాడు.

'ఏమిటి?' అన్నట్లు అతనివైపు చూశాను మా చెల్లాయికి దసరాకు బట్టలు కొని పంపాలి. నాకేమో ఈ బట్టల అందాలు, నాణ్యాలు తెలియవు నీవే సెలక్టు చేసిపెట్టాలి?' అన్నాడు.

అప్పుడప్పుడు అతని దగ్గర ఐదు, పది రూపాయలు చేబదులు తీసుకుంటూండే దానిని అతను నాకు చేసే సహాయములో ఇది ఏపాటిది అని అనుకుని 'సరే' అన్నాను.

సాయంత్రము ఇద్దరము షాపింగ్ ముగించుకుని బయటకు వచ్చినాము.

మన ఊరి శంకరము, సుధాకర్ అటునుండి పోతూ మావైపు చూసి ఓ వెకిలి నవ్వు నవ్వినారు నాకు తగని చిరాకు వేసింది. గబగబా నడచి దగ్గరలో ఉన్న అతని రూమ్‌కు చేరుకున్నాము.

ఈ బట్టలు తెచ్చినది నీ కొరకే తీసుకో అన్నాడు మోహన్ రావు.

'నాకా అని ఆశ్చర్యపోయాను. మోహన్ రావు చేతిలో నున్న బట్టలకు నా శరీరము మీదున్న బట్టలకు చాల భేదము వుంది. అంత ఖరీదైన బట్టలను మోహన్ రావు నాకు ఉచితముగా ఇవ్వడానికి సిద్ధముగా వున్నప్పుడు దొరకడమనేది అదృష్టాలన్నింటిలోకి గొప్పదని భావిస్తున్నాను. (సశేషం)